# ప్రజా ముచ్చట

తెలుగు దినపత్రిక

మా ప్రతీ అక్షరం – ప్రజల ముచ్చటే



ప్రజా ముచ్చట
తెలుగు దిన పత్రిక

విలేకర్లు కావలెను

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లా స్టాఫర్లు, నియోజకవర్గ ఆర్.సి. ఇంఛార్జ్‌లు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.

అనుభవం, ఆసక్తిగలవారు 99086 89674 లో సంప్రదించగలరు



హైదరాబాద్ | శుక్రవారం,జూన్6,2025 | ఎడిటర్: పండ్ల నాగరాజు | పేజీలు: 4 వేల: 1


## 24 గంటల్లో 564 కొత్త కేసులు..

**మళ్లీ కరోనా కలకలం...ఏడుగురి మృతి**

- భారత్‌లో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు
- యాక్టివ్ కేసుల సంఖ్య 4,866కు చేరిక
- కేరళలో అత్యధికంగా 1,487 యాక్టివ్ కేసులు



న్యూఢిల్లీ,జూన్5 దేశంలో కరోనా వైరస్ కేసులు మళ్లీ ఆందోళనకర స్థాయిలో పెరుగుతున్నాయి. గత కొద్ది రోజులుగా తగ్గుముఖం పట్టినట్లు కనిపించిన మహమ్మారి, ఇప్పుడు మళ్లీ విజృంభిస్తుండటంతో ప్రజల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి.

## ముర్షిదాబాద్ బోర్డర్‌లో టెన్షన్..

- పశ్చిమ బెంగాల్ సరిహద్దులో బీఎస్ఎఫ్ జవాన్‌ను కిడ్నాప్
- చొరబాటును అడ్డుకోబోయిన సైనికుడిపై దాడి, అపహరణ
- కొన్ని గంటల నిర్బంధం తర్వాత జవాన్ విడుదల



జూన్5,ం) పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్ జిల్లాలో భారత్–బంగ్లాదేశ్ అంతర్జాతీయ సరిహద్దు వద్ద దారుణ ఘటన చోటుచేసుకుంది. బంగ్లాదేశ్‌కు చెందిన కొందరు దుండగులు భారత సరిహద్దు భద్రతా దళం (బీఎస్ఎఫ్) జవాన్‌ను అపహరించి, కొన్ని గంటల పాటు బందీగా ఉంచుకున్నారు.

## తెలంగాణలో ఏడుగురు సీనియర్ ఐపీఎస్ అధికారుల బదిలీ

- పోలీస్ అకాడమి డైరెక్టర్‌గా అభిలాష బిస్త్
- మహిళా భద్రత విభాగం, సీఐడీ అదనపు డీజీగా చారు సిన్హా
- ఎఫ్ఎస్ఎల్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్‌గా కొనసాగనున్న శిఖా గోయల్




## మొక్కల పెంపకాన్ని నిర్లక్ష్యం చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవు




**ప్రపంచ పర్యావరణ దినోత్సవం నాడు మొక్కలు నాటిన మంత్రి పొన్నం ప్రభాకర్**

- హైదరాబాద్ గోల్కొండ ఏరియా ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమం
- మొక్కల పెంపకాన్ని నిర్లక్ష్యం చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరిక
- నిర్లక్ష్యం వహిస్తే, భవిష్యత్ తరాల వారు స్వచ్ఛమైన గాలి కోసం ఆక్సిజన్ మాస్కులు ధరించి తిరగాల్సిన దుస్థితి
- భవిష్యత్ తరాలు ఆక్సిజన్ మాస్కులు ధరించాల్సి వస్తుందని ఆవేదన

హైదరాబాద్,జూన్5
ప్రస్తుత పరిస్థితుల్లో మొక్కలు నాటడంపై నిర్లక్ష్యం వహిస్తే, భవిష్యత్ తరాల వారు స్వచ్ఛమైన గాలి కోసం ఆక్సిజన్ మాస్కులు ధరించి తిరగాల్సిన దుస్థితి ఏర్పడుతుందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం ఆయన హైదరాబాద్‌లోని గోల్కొండ ఏరియా ఆసుపత్రి ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రోజురోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని అరికట్టడంలో విఫలమైతే మానవాళి అనేక రకాల నూతన వ్యాధుల బారిన పడుతుందని అన్నారు.

## గో సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి..

- గోవులను పవిత్రంగా భావించే మన సంస్కృతిని కాపాడుకోవాలి
- గోవధ చట్టరీత్యా నేరం, దాన్ని అరికట్టాలి
- బక్రీద్ సందర్భంగా అక్రమ రవాణా జరగకుండా చూడాలి
- అధికారుల చర్యలకు ప్రజలు పూర్తిగా సహకరించాలన్న పవన్




## మంత్రి కొండా సురేఖకు స్వల్ప అస్వస్థత

- సచివాలయంలో సొమ్మసిల్లి పడిపోయిన మంత్రి కొండా సురేఖ
- వెంటనే ఆహారం అందించడంతో కోలుకున్న కొండా సురేఖ
- మంత్రిని పరామర్శించిన సీఎం రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు



## గుంటూరులో 27 నుండి 29 వరకు ఏఐ హ్యాకథాన్

- 27న ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభం
- ఏఐ హ్యాకథాన్‌లో యువ ఇంజనీర్లకు భాగస్వామ్యం
- పోలీసింగ్‌లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అంశాలను వివరించిన గుంటూరుకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థులు



## రాష్ట్రంలో విచిత్ర వాతావరణం..

- రాష్ట్రంలో రుతుపవనాలకు అకాల విరామం
- కొన్నిచోట్ల 40 డిగ్రీలకు చేరిన పగటి ఉష్ణోగ్రతలు
- జూన్ 10 తర్వాతే రుతుపవనాల్లో కదలిక
- రానున్న రెండు మూడు రోజులు వేడి వాతావరణమే
- అక్కడక్కడా ఈదురుగాలులతో వానలు

రాష్ట్రంలో వాతావరణం చిత్రవిచిత్రంగా మారింది. అందరూ ఊహించిన దానికంటే కాస్త ముందుగానే పలకరించిన నైరుతి రుతుపవనాలు ఒక్కసారిగా నెమ్మదించాయి. దీంతో ఆశించిన వర్షాలకు బ్రేక్ పడగా, మళ్లీ వేసవి పరిస్థితులు దర్శనమిస్తున్నాయి. పగటిపూట ఎండల తీవ్రత పెరగడంతో పాటు, సాయంత్రం వేళల్లో కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురుస్తూ వాతావరణ అనిశ్చితి నెలకొంది.రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి నాలుగు డిగ్రీలు అధికం

## మిస్ గ్రాండ్ ఇండియా 2025 ఫైనల్స్‌కు తెలుగు యువతి సంజన వరద

- ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా చంద్రగిరికి చెందిన సంజన
- బెంగళూరులో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విద్యార్థిని
- గతేడాది మిస్ టీన్ గ్లోబ్ ఇండియా 2024 విజేత
- నటన, మోడలింగ్‌తో పాటు చదువులోనూ ప్రతిభ

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన యువతి సంజన వరద అందాల పోటీల్లో సత్తా చాటుతున్నారు. ప్రతిష్ఠాత్మకమైన మిస్ గ్రాండ్ ఇండియా 2025 పోటీలకు ఆమె ఫైనలిస్ట్‌గా ఎంపికయ్యారు. ప్రస్తుతం 19 ఏళ్ల వయసున్న సంజన, అతి చిన్న వయసులోనే మోడలింగ్ రంగంలో తనదైన ముద్ర వేస్తున్నారు. సంజన ఏపీలోని తిరుపతి జిల్లా చంద్రగిరిలో జన్మించారు. బెంగళూరులోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌లో విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆమె, ప్రస్తుతం అక్కడే కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ చదువుతున్నారు. చదువుతో పాటు మోడలింగ్ రంగంలోనూ రాణిస్తున్నారు. 2024లో జరిగిన మిస్ టీన్ గ్లోబ్ ఇండియా పోటీల్లో విజేతగా నిలిచి అందరి దృష్టిని ఆకర్షించారు. ఆ తర్వాత 2024లోనే మిస్ టీన్ గ్లోబల్ ఇంటర్నేషనల్ పోటీల్లో పాల్గొని, ఫస్ట్ రన్నరప్‌గా నిలిచారు.ఒకే సమయంలో పలు రంగాల్లో రాణించడం సంజన ప్రతిభకు నిదర్శనం. మోడలింగ్, అందాల పోటీలతో పాటు ఆమె నటనలోనూ అడుగులు వేస్తూ, మరోవైపు తన ఇంజినీరింగ్ చదువును కొనసాగిస్తున్నారు.మిస్ గ్రాండ్ ఇండియా పోటీలు దేశంలోని ముఖ్యమైన అందాల పోటీలలో ఒకటిగా పరిగణిస్తారు. యువతులు తమ అందంతో పాటు తెలివితేటలు, ప్రతిభ, సామాజిక సేవా దృక్పథాన్ని ప్రదర్శించడానికి ఇది ఒక చక్కటి వేదిక. ఫైనలిస్ట్‌గా ఎంపికైన సంజన, దేశవ్యాప్తంగా ఉన్న ఇతర ప్రతిభావంతులైన యువతులతో కలిసి ఈ ప్రతిష్ఠాత్మక కిరీటం కోసం పోటీపడనున్నారు.2024లో మిస్ టీన్ గ్లోబ్ ఇండియా టైటిల్ గెలుచుకున్న సంజన, ఇప్పుడు మిస్ గ్రాండ్ ఇండియా 2025 ఫైనల్స్‌కు చేరడం భారతీయ అందాల పోటీల రంగంలో ఆమె ఎదుగుదలను సూచిస్తోంది. ఈ పోటీల తుది దశకు సంజన సిద్ధమవుతున్న తరుణంలో ఏపీ, కర్ణాటక రాష్ట్రాల ప్రజలు ఆమెకు మద్దతు తెలుపుతున్నారు. మిస్ గ్రాండ్ ఇండియా 2025 గ్రాండ్ ఫినాలే ఎప్పుడు జరుగుతుందనే తేదీ ఇంకా అధికారికంగా ప్రకటించనప్పటికీ, ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా జరుగుతుందని అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



# ప్లాస్టిక్ ను నివారిద్దాం... ప్రకృతిని పరిరక్షిద్దాం: డాక్టర్ స్రవంతి

పెన్ పహాడ్/ ప్రజా ముచ్చట, జూన్ 05: ప్లాస్టిక్ కాలుష్యాన్ని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ స్రవంతి అన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్థానిక ప్రజలతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నేడు ప్రపంచం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ప్లాస్టిక్ కాలుష్యం ఒకటి. ఈ ప్లాస్టిక్ కాలుష్యం జీవవైవిధ్యంతో పాటు మానవ ఆరోగ్యం మీద కూడా తీవ్ర దుష్ప్రభావం చూపుతోందని అన్నారు. ఆహారంలో, నీటిలో మైక్రోప్లాస్టిక్ చేరి నేరుగా మనుషుల ఆరోగ్యం పై త్వరగా ప్రభావం చూపే దశకు చేరుకుంటుందని, ప్లాస్టిక్ వస్తువులను కాల్చడం వల్ల విషవాయులు వెలువడి ఆహారం, నీరు, భూమి కలుషితం అవుతున్నాయనీ అయినా ప్లాస్టిక్ ఉత్పత్తి పెరుగుతున్నది అదేవిధంగా వినియోగం కూడా పెరుగుతుంది అనే ఆవేదన వ్యక్తం చేశారు. ప్లాస్టిక్ కాలుష్యాన్ని నివారించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని అన్నారు. పాత రోజుల్లో లాగా బయటకు వెళ్ళేటప్పుడు చేతి సంచి వెంట తీసుకోవడం తప్పనిసరిగా అలవాటు చేసుకోవాలి అని సూచించారు. ఏ వస్తువు కొన్న ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు తీసుకోవడం పరిపాటయిన నేటి రోజుల్లో ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయ వస్తువులను వాడడం అలవాటు అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ భూతరాజు శ్రీనివాసులు, ఎంపీహెచ్ఎస్ లు భూతరాజు సైదులు, జానకమ్మ స్టాఫ్ నర్స్ లు సుజాత, చంద్ర లీల, వైద్య ఆరోగ్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ ప్రజల పక్షం...

**- పేదల సమానత్వానికి, కార్పొరేట్ శక్తులను వ్యతిరేకిస్తుంది**
**- ఈనెల 8న జిల్లా కేంద్రంలో సిపిఐ జిల్లా మహాసభ**
**- సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు**
**- పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు**

హుజూర్ నగర్, ప్రజా ముచ్చట:దేశంలో అట్టడుగు వర్గాల ప్రజల పక్షం ఎల్లవేళలా సిపిఐ నిలుస్తుందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం హుజూర్ నగర్ లో సిపిఐ కార్యాలయంలో ఈనెల 8న జిల్లా కేంద్రంలో నిర్వహించే సిపిఐ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సమానత్వానికి మద్దతు పలుకుతూ, కార్పొరేట్ శక్తుల దోపిడిని వ్యతిరేకిస్తూ సిపిఐ కార్మికుల పక్షాన నిలుస్తుంది అన్నారు. విద్యా, ఉపాధి ఆరోగ్య రంగాలలో ప్రజలందరికీ సమాన అవకాశాలు ఉండాలని సిపిఐ కోరుకుంటుందన్నారు. రాష్ట్ర నాయకులు పాల్గొని జిల్లా మహాసభలో సిపిఐ నాయకులు కార్యకర్తలు సకాలంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.సిపిఐ నాయకులు



మామిడి వెంకయ్య,సోమ గాని కృష్ణ, జడ వెంకన్న, చక్రాల స్టాలిన్, మామిడి నరసయ్య,చేన్నగాని సైదులు,యల్లావుల సురేందర్, చక్రాల వెంకటేశ్వర్లు, గొల్ల గోపు వీరేశం, జక్కుల రమణ తదితరులు పాల్గొన్నారు.

# అమెరికన్ అణు రియాక్టర్లు - ప్రమాదంలో ప్రజా ప్రయోజనాలు

అణు ఇంధన రంగంలో అమెరికన్ ప్రైవేటు పెట్టుబడులకు మార్గం సుగమం చెయ్యడానికి వీలుగా మోడీ ప్రభుత్వం మన చట్టాలను సవరించేందుకు సిద్ధపడుతున్నదని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (మే 19), తదితర వార్తా పత్రికలు వెల్లడిచేశాయి. అణు ఇంధన ప్లాంట్ల నిర్మాణానికి అవసరమైన యంత్ర సాధనాల దిగుమతులతో పాటు ప్రతిపాదిత ప్లాంట్ల యాజమాన్య హక్కుల విషయమై కూడా చట్టాలలో మార్పులు తీసుకు రావడానికి కేంద్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తుందని వార్తా మాధ్యమాలు వివరించాయి. అణు ప్రమాదాలు సంభవిస్తే పౌర నష్టాలను భరించడానికి ఉద్దేశించిన 2010 నాటి చట్టం, అణు ఇంధన శక్తి చట్టం-1962లో సర్కారు వారు సవరణలు తీసుకు రానున్నారని ఆ వార్తా కథనాలు సూచిస్తున్నాయి. పార్లమెంట్‌ను ఉద్దేశించి నిర్మలా సీతారామన్ చేసిన బడ్జెట్ ప్రసంగంలో ఉదహరించినట్లు అణు ఇంధన రంగంలో ప్రైవేటు పెట్టుబడులు అవసరం అయ్యాయని, కొత్తగా నెలకొల్పనున్న చిన్న తరహా అణు రియాక్టర్ల కేంద్రాల (యస్.యం.ఆర్) యాజమాన్య హక్కులు ప్రైవేట్ సంస్థలకు దఖలు పరచడానికి అనువుగా 1962 నాటి అణు ఇంధన శక్తి చట్టాన్ని కూడా మోడీ సర్కారు సవరించే అవకాశం ఉన్నదని 'ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పత్రిక నివేదించింది.అణు ఇంధనానికి సంబంధించిన రెండు చట్టాలలో తీసుకురానున్న సవరణలు ఎవరికి ప్రయోజనం కలిగిస్తాయన్న ప్రశ్నతో పాటు అణుశక్తి కేంద్రాల స్థాపనలో మన దేశానికి లేని, అమెరికా దగ్గర ఉన్న ప్రత్యేకమైన నైపుణ్యం ఏమిటని కూడా మనం ప్రశ్నించాలి. అణుశక్తి ఉత్పత్తిలో అమెరికన్ ప్రైవేటు కంపెనీలు ఈ మధ్య కాలంలో సాధించిన మనం ఎరుగని ప్రత్యేక ప్రగతి ఏమన్నా ఉన్నదా? ఉంటే తప్పకుండా మనం అలాంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడానికి మన పౌర నష్టాల పరిహార చట్టాన్ని పలుచన చేస్తున్నాం అన్నా%ొ%దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి ఈ నాటి వరకు పూర్తిగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న అణు ఇంధన రంగాన్ని ప్రైవేటు యాజమాన్యానికి అప్పగిస్తున్నాం అన్నా అర్థం ఉండేదేమో. అలాంటి అవకాశాలు ఏమీ లేకుండానే మనం అమెరికన్ ప్రైవేటు వ్యాపార ప్రయోజనాల కోసం ఇంత ఉదారంగా మినహాయింపులు ఇవ్వడానికి దేనికి తహతహలాడుతున్నాం? ప్రజా ప్రయోజనాలకు, భద్రతకు నికరమైన రక్షణ కల్పించే చర్యలు చేపట్టకుండా హానికరమైన ఉత్పత్తుల తయారీకి ప్రైవేటు పరిశ్రమలకు అనుమతి ఇచ్చిన మూలంగా చవిచూసిన దారుణ పర్యవసానాలు ఏమిటో భోపాల్ విష వాయవుల ప్రమాదానంతరం మనం అనుభవించాం. చెర్నో బిల్ (రష్యా), ఫుకుషిమా (జపాన్) అణు కేంద్రాలలో ప్రమాదాలు సంభవించినప్పుడు, ఆ ప్రమాద తీవ్రత భోపాల్ విష వాయు ఉదంతం మాదిరి స్థానికానికే పరిమితం కాకుండా జాతీయంగా, అంతర్జాతీయంగా కూడా పెను ప్రభావం చూపిస్తాయి. ఆ ప్రభావాలు సుదీర్ఘ కాలంపాటు వెంటాడతాయి.ఇప్పుడు ఒక్కో ప్రశ్నకు తగిన జవాబు ఏమిటో పరిశీలిద్దాం. ప్రస్తుతం అమెరికన్ ప్రైవేటు అణు పరిశ్రమలు మన దేశానికి ఆధునిక సాంకేతిక ఉత్పత్తి పరిజ్ఞానాన్ని అందివ్వనున్నాయా? మన దగ్గర లేని ఏ సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవడానికి మనం రూపొందించుకున్న పౌర నష్ట పరిహారాల చట్టాన్ని సడలించాలనుకుంటున్నాం? మనం ఉదారంగా ఏ అమెరికన్ కంపెనీలకు ఇంత భారీ రాయితీలు ఇవ్వడానికి సిద్ధపడుతున్నాం? అమెరికా గత 25 సంవత్సరాలలో కేవలం మూడంటే మూడు, అణు కేంద్రాలను నెలకొల్పి వినియోగంలోకి తెచ్చుకున్నది. టెన్నిస్ వ్యాలీ అథారిటీ ఆధ్వర్యంలో వాట్స్ బార్ యూనిట్-2ను 2016లో వినియోగంలోకి తీసుకు వచ్చింది. తదనంతరం జార్జియాలో ఓగ్‌టెల్ యూనిట్1, యూనిట్2 పేరిట మరో రెండు అణు కేంద్రాలను వరుసగా 2023, 2024 సంవత్సరాలలో వినియోగంలోకి తీసుకువచ్చారు. ఈ మూడు అణు కేంద్రాలను 'వెస్టింగ్ హౌస్' అనే ప్రైవేటు అమెరికన్ కంపెనీ నెలకొల్పింది. 2023లో వినియోగంలోకి వచ్చిన ఓగ్ టెల్ యూనిట్ 1 నిర్మాణం పూర్తి చెయ్యడానికి 'వెస్టింగ్ హౌస్' కంపెనీకి పదిహేనేళ్ళ సమయం పట్టింది. నిర్మాణ వ్యయం తొలి అంచనాల కన్నా రెట్టింపయి 37 బిలియన్ డాలర్లు ఖర్చు చేయాల్సి వచ్చింది.దక్షిణ కరోలినా రాష్ట్ర ఎలక్ట్రిక్ అండ్ గ్యాస్ అథారిటీ కూడా ఇదే 'వెస్టింగ్ హౌస్' కంపెనీకి రెండు ఎ.పి 1000 యూనిట్ల అణు కేంద్రాల నిర్మాణానికి కాంట్రాక్ట్ ఇచ్చింది. ఈ రెండు కేంద్రాలు 2020 నాటికి వినియోగంలోకి రావాలి. కానీ వెస్టింగ్ హౌస్ కంపెనీ ఈ అణు కేంద్రాల నిర్మాణానికి 9 బిలియన్ డాలర్లు ఖర్చు చేశాక ఇక తమ వల్ల కాదని చేతులు ఎత్తేసింది. ఆర్థిక సమస్యల రీత్యా దివాళా తీసి తిరిగి దివాళా చట్టం చాప్టర్ 11 కింద రక్షణ పొంది 2018లో మరలా ఉనికిలోకి వచ్చింది. అణు కేంద్రాల నిర్మాణంలో పక్కా డిజైన్లు, పటిష్టమైన ప్రణాళిక, పరిమిత వ్యయం, నిర్ధారిత సమయంలో ప్రాజెక్టులు పూర్తి చేయడం అమెరికన్ కంపెనీలకు పెట్టింది పేరనేది కేవలం ప్రచార పటాటోపం అని వెస్టింగ్ హౌస్ రుజువు చేసింది.అణు కేంద్రాల నిర్మాణంలో బాగా పేరు మోసిన రెండు అమెరికన్ ప్రైవేటు కంపెనీలైన జి.ఇ, వెస్టింగ్ హౌస్‌లు దివాళా తీసిన కంపెనీలే. జి.ఇ కంపెనీ అణు విభాగాన్ని జపాన్‌కు చెందిన హిటాచీ కంపెనీ స్వాధీనం చేసుకుంటే, ఉత్తర అమెరికాలో అతి పెద్ద ఇంధన వ్యాపార సంస్థ అయిన కెనడాకు చెందిన బ్రూక్‌ఫీల్డ్ కంపెనీ వెస్టింగ్ హౌస్ అణు విభాగాన్ని స్వాధీనం చేసుకున్నది. ఒకసారి దివాళా ఎత్తి జపాన్, కెనడా దేశాల స్వాధీన పెట్టుబడులతో తిరిగి వాణిజ్య కార్యకలాపాల కోసం తెరిచిపెట్టిన ఈ రెండు కంపెనీలు అణు కేంద్రాల నిర్మాణంలో మన దేశానికి కొత్తగా ఏం ఒరగబెడతాయి?మధ్య తరహా అణు కేంద్రాల (యస్.యం.ఆర్) గురించి అమెరికా ఊదరగొట్టుడు ప్రచారం చేస్తుంటే, మోడీ ప్రభుత్వం వంత పాడుతున్నది. సంకేతికంగా చూస్తే ఈ రియాక్టర్లు కొత్తగా ఎలాంటి ప్రధానమైన మార్పులు తీసుకొచ్చేవి కాదు. ఉత్పత్తి సామర్థ్యాన్ని తగ్గించి, భవిష్యత్తులో అవసరాలకు తగినట్లు ఇలాంటివి ఎన్ని కావాలంటే అన్ని నెలకొల్పుకోవచ్చు అంటూ కేద్ర ప్రభుత్వం చేస్తున్న సమర్థింపు వాదనలు పసలేనివి. 300-500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి నిర్దేశించిన ఈ అణు కేంద్రాలు సర్కారు వారు వాదిస్తున్నట్లు చిన్న చిన్న (అణు) విద్యుత్ కేంద్రాలు కాదు. భారీ అణు విద్యుత కేంద్రాలు నెలకొల్పడానికి భారీగా వ్యయం చెయ్యాల్సి వస్తుంది. దాని మూలంగా ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తికి అయ్యే ఖర్చు అధికంగా ఉంటుంది. అదే యస్.యం.ఆర్ ల ద్వారా అయితే ఉత్పత్తి ఖర్చు తగ్గుతుంది అనే వాదన కూడా కేవలం ఊహ మాత్రమే. పైన చెప్పుకున్నట్లు అణు కేంద్రాల నిర్మాణానికి అయిన వ్యయం ప్రాథమిక అంచనాల కన్నా రెట్టింపు అయితే అప్పుడు ప్రభుత్వం చేస్తున్న లాభనీతి వాదన అంతేసంగతులు. అలాగే ముందు మధ్యతరహా కేంద్రాలను స్థాపించుకుని భవిష్యత్ అవసరాల రీత్యా కేంద్రాల సామర్థ్యాన్ని పెంచుకోవచ్చు. తద్వారా నిర్మాణ, నిర్వహణా వ్యయాలు భారీగా ఆదా చేసుకోవచ్చు అనే వాదన కూడా అణు ఇంధన పరిశ్రమల వరకు చూస్తే రుజువుకి నిలబడేది కాదు.అమెరికన్ కంపెనీలు అణు ఇంధన ప్లాంట్ల సామర్థ్యాన్ని 500 మెగావాట్ల నుండి 1600 మెగా వాట్లకు పెంచిన సందర్భంలో సంక్లిష్టమైన డిజైన్లు, మార్పులతో ఖర్చులు తడిపి మోపెడు అయ్యాయి. ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. 'త్రీ మైల్ ఐలాండ్' (అమెరికా), ఫు-కుషిమా (జపాన్) అణు కేంద్రాలలో సంభవించిన ప్రమాదాలకు దారి తీసిన పరిస్థితులు ఇవే.అణు ప్రమాదం అంటూ జరిగితే చెల్లించుకునే మానవ మూల్యం అంతా ఇంతా కాదు. బాధితులకు పరిహారం చెల్లించడానికి కంపెనీలు దివాళా ఎత్తాల్సిందే. అయినప్పటికీ బాధితులకు నామ మాత్రపు పరిహారమే చెల్లించగలుగుతాయిఅణు ప్రమాదం జరిగితే నష్ట పరిహారాన్ని ఆ అణు కేంద్ర యజమాన్యాలు, అలాగే నిర్మాణ సామాగ్రి సరఫరా చేసిన కంపెనీలు భరించాలని ప్రస్తుత చట్టం నిర్దేశిస్తుంది. సరఫరా కంపెనీలు, కంపెనీ యజమాన్యాలను ఈ బాధ్యత నుండి తప్పుకునే వీలు కల్పించేందుకు మోడీ ప్రభుత్వం తగిన సవరణలు తీసుకురానున్నదని సంకేతాలు అందుతున్నాయి. ఇది ప్రజా ప్రయోజనాలకు, దేశ ప్రయోజనాలకు నష్టం.భోపాల్‌లో నెలకొల్పిన అమెరికన్ కంపెనీ 'యూనియన్ కార్బైడ్' నుండి మిథైల్ ఐసో సైనేట్ (మిక్) విష వాయువులు వెలువడి వందలాది మంది మరణించి వేలాది మంది తీవ్ర అనారోగ్యాలకు, నవజాత శిశువులు అంగ వైకల్యాలకు గురైన సంగతి మీకు గుర్తుండే ఉంటుంది. ఇంతటి తీవ్ర స్థాయి ప్రమాదం సంభవించినా యూనియన్ కార్బైడ్ చెల్లించిన నష్ట పరిహారం నామమాత్రమే. కేంద్ర ప్రభుత్వం, మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలే ఎక్కువ భారాన్ని భరించాయి. ఈ నేపథ్యంలోనే అమెరికాతో అణు బప్పందం కుదుర్చుకునేట్లయితే ప్రమాదాలు సంభవిస్తే నష్ట పరిహారాన్ని పూర్తిగా అణు కేంద్రాల నిర్మాణాన్ని చేపట్టిన కంపెనీలు, ప్లాంట్ల నిర్మాణానికి సామాగ్రిని సరఫరా చేసిన కంపెనీలు భరించాలన్న క్లాజు ఉండాలని వామపక్ష పార్టీలు పట్టుబట్టాయి. తదనంతర కాలంలో ఈ మేరకు చట్టం రూపొందించారు. ప్రస్తుతం మోడీ ప్రభుత్వం ఈ క్లాజును సవరించాలని చూడడం అమెరికన్ కంపెనీలకు లబ్ధి చేకూర్చడానికే తప్ప దేశ ప్రయోజనాలు, ప్రజా ప్రయోజనాలు పరిరక్షించేందుకు కాదు. కాబట్టి ఇలాంటి దుర్మార్గమైన సవరణలను వ్యతిరేకించాలి.ప్రమాదం అంటూ సంభవిస్తే అది నాసిరకం నిర్మాణ సామాగ్రిని సరఫరా చేసిన కంపెనీలు, నిర్మాణ-నిర్వహణ చేపట్టిన కంపెనీలే నష్ట పరిహారం చెల్లించాల్సి రావడం సహజ న్యాయ సూత్రం కదా. కానీ అమెరికన్ కంపెనీలు మీ చట్టంలో ప్రమాదానికి మమ్మల్ని బాధ్యులు చేసే క్లాజు ఎత్తివెయ్యమని మోడీ ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకు వస్తున్నాయి. నష్టపరిహారం చెల్లించాల్సిన బాధ్యత నుండి తప్పించుకోవాలని చూస్తున్నాయి. అణు ఇంధన కేంద్రాల స్థాపనలో నిర్మాణ సామాగ్రి తయారీలో అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ దేశాలకు విశిష్ట అనుభవం ఉన్నదని బలంగా ప్రచారం జరుగుతున్నది.ఈ ప్రచారంలో వాస్తవాలు ఏమిటో ఇప్పుడు పరిశీలిద్దాం. అమెరికన్ అణు ఇంధన పరిశ్రమల విషయానికి వద్దాం. ఈ మధ్యకాలంలో అమెరికాలో నెలకొల్పిన 'ఓగ్ టెల్' ప్లాంట్ నిర్మాణానికి అయిన ఖర్చు 37 బిలియన్ డాలర్లు. అంటే ఒక కిలోవాట్ విద్యుత్ ఉత్పత్తికి పెట్టే ఖర్చు 10,784 అమెరికన్ డాలర్లు. ఈ ప్లాంట్ ఉత్పత్తి చేసే ప్రతి మెగావాట్ విద్యుత్‌కి అయ్యే వ్యయం 170 నుండి 180 అమెరికన్ డాలర్లు. అదే ఒక కిలోవాట్ పవన, సౌర విద్యుత్ ఉత్పత్తికి అయ్యే ఖర్చు 1500 నుండి 2000 డాలర్లు మాత్రమే. అంటే ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తికి అయ్యే ఖర్చు 27 నుండి 92 డాలర్లు మాత్రమే. ఇవన్నీ 'లాజార్ట్' అనే అమెరికన్ ఫైనాన్షియల్ కంపెనీ కట్టిన లెక్కలే. ఈ వివరాలను బట్టి పవన-సౌర విద్యుత్ ఉత్పత్తికి అయ్యే ఖర్చు కన్నా అణు విద్యుత్ ఉత్పత్తికి రెట్టింపు ఖర్చు చెయ్యాల్సి వస్తుందని స్పష్టమవుతుంది. నిర్మాణ వ్యయంలో ఫ్రాన్స్ కూడా అమెరికాతో తీసిపోలేదు. ఇక ఇంగ్లాండ్ అయితే ఈ రంగం నుండి దాదాపు తప్పుకున్నట్లే.భారత్, చైనా, దక్షిణ కొరియా, రష్యా దేశాలు దేశీయంగానే అణుకేంద్రాలను నెలకొల్పుకున్నాయి. ఈ నిర్మాణాలకు అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ దేశాల సహకారం కూడా ఏమీ తీసుకోలేదు. పై నాలుగు దేశాలూ ఇప్పటికీ దేశీయంగా

# శల్య సారథ్యం మానండి

పెద్దలు, ఆర్థిక విశ్లేషకులుగా పేరు పొందిన డి.పాపారావు గారు మే 28న ఒక ప్రముఖ దినపత్రికలో (ప్రజాశక్తి కాదు) రాసిన వ్యాసం, చదివి, బహుశా అదే రోజున ఒక టి.వి చానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూ కూడా విన్న తర్వాత స్పందించడం అవసరం అనిపించింది. ఆ రెండింటి సారాంశం దాదాపు ఒకటే. నేటి తరం కమ్యూనిస్టులు బతకనేర్చినవారంటూ వ్యంగ్యాస్త్రాలను సంధించడంతో మొదలుపెట్టి చివరికి నేటి కమ్యూనిస్టులు జీవచ్ఛవాలు అని తేల్చేశారు. భవిష్యత్తులో పోరాటాలు వచ్చే అవకాశం ఉందంటూనే, ఈ జీవచ్ఛవాలు వాటిలో పోషించబోయే పాత్ర ఎంత అన్నది ప్రశ్నార్థకమేనంటూ ముక్తాయింపు పలికారు. పాపారావు గారు సోషలిస్టు సమాజాన్ని కోరుకునే వ్యక్తి అని, ఇప్పుడున్న పెట్టుబడిదారీ దోపిడీ వ్యవస్థ అంతం కావాలని బలంగా కోరుకునే వ్యక్తి అని నేను అనుకుంటున్నాను. అటువంటి మేధావి ఏ నేపథ్యంలో పై వ్యాఖ్యలు చేశారో, రాతలు రాశారో ముందు చూడాలి కదా.దేశంలో కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రధాన స్రవంతిగా ఉన్న సిపిఐ(ఎం) ఇటీవలే జాతీయ మహాసభలు పూర్తి చేసుకుని, రానున్న కాలంలో చేపట్టవలసిన కర్తవ్యాలను నిర్ధారించుకుంది. పార్టీ అంతర్గత నిర్మాణ పరిస్థితిని, బలాలను, బలహీనతలను సూటిగా, దాపరికం లేకుండా మదింపు చేసి పార్టీ పటిష్టతకు చేపట్టవలసిన చర్యలను కూడా నిర్ణయించింది. కొద్ది నెలల్లో ఇంకొక ప్రధాన కమ్యూనిస్టు పార్టీ అయిన సిపిఐ కూడా అటువంటి మహాసభల నిర్వహణకే సమాయత్తం ఔతోంది. మూడవ స్రవంతిగా ఉన్న మావోయిస్టులు 'ఆపరేషన్ కగార్' దాడిని ఎదుర్కొనే జీవన్మరణ పోరాటంలో మునిగివున్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామికవాదులంతా 'ఆపరేషన్ కగార్'ను ఖండిస్తున్నారు. పాపారావు గారే శలవిచ్చినట్టు రాబోయే రోజుల్లో మళ్ళీ పోరాటాలు ఉవ్వెత్తున తలెత్తే పరిస్థితులు ఉన్నాయి. అందుకు తగిన విధంగా కమ్యూనిస్టులు సిద్ధపడుతున్నారా లేదా అన్నది ఇక్కడ ముఖ్యం. సిపిఎం మహాసభ తీర్మానాలు ఆ విషయాన్ని స్పష్టంగానే ప్రకటించాయి. సర్వశక్తులనూ ఒడ్డి, పట్టణాల్లోనూ, గ్రామాల్లోనూ కష్టజీవుల పోరాటాలను నిర్మించాలని, ఆ పోరాటాలతో మమేకం కావాలని దిశానిర్దేశం చేశాయి. ఇది పాపారావుగారికి మాత్రం బతకనేర్వడంలా కనిపించడం విడ్డూరంగానే ఉంది. జీనా హై తో మర్‌నా సీఖో, కదమ్ కదమ్ పర్ లడ్‌నా సీఖో అనేవారు కమ్యూనిస్టులు. సంపూర్ణమైన మానవత్వంతో జీవించాలంటే పోరాటం నేర్చుకోవాలన్నది కమ్యూనిస్టు అవగాహన. అందుచేత కమ్యూనిస్టులంటే బతకనేర్చినవారు అని అనుకోకూడదని, మనిషి బతుకంటే ఏమిటో, దాని విలువ ఏమిటో, ఆ బతకడం కోసం ఎలా పోరాడాలో నేర్పేవారు, నేర్చిన వారు కమ్యూనిస్టులు అని పాపారావు గారు గమనించాలని కోరుతున్నాను.కొందరు కమ్యూనిస్టుల పిల్లలు పెట్టుబడిదారులు అయిపోయారనో లేదా చెన్నమనేని రాజేశ్వరరావు లాగా మరికొందరు అవకాశవాదంతో దారి తప్పారనో అంటూ వారికి ఈ సమాజం ద్వారా అంటిన అవలక్షణాలనే పాపారావుగారు మొత్తం కమ్యూనిస్టులందరికీ అంటగట్టాలని చూస్తున్నారా? "కమ్యూనిస్టుల్లోనూ కొందరు మంచివాళ్ళున్నారు" అంటూ సన్నాయి నొక్కులు నొక్కడం బట్టి అలానే అనుకోవలసి వస్తోంది. సోషలిజాన్ని సాధించడమే లక్ష్యంగా, అందులో భాగంగా ప్రస్తుతం దేశానికి పట్టిన కార్పొరేట్-మతతత్వ శక్తుల పీడను వదిలించడమే కర్తవ్యంగా ఎంచుకుని కృషి చేస్తున్న కమ్యూనిస్టులు- నాయతక్వం స్థాయి నుంచి సాధారణ సభ్యుల స్థాయి దాకా- లక్షలాది మంది ఉంటే పాపారావు గారికి "కొందరు మంచివాళ్ళు" మాత్రమే కనిపించడం దృష్టి లోపం అనుకోవాలా?సుందరయ్య, రాజేశ్వరరావుల తరం తర్వాత కమ్యూనిస్టులు పాపారావు గారి దృష్టిలో కొరగానివాళ్ళు. కాని 1990ల తర్వాత నుంచీ నేటి దాకా అంతర్జాతీయంగా గాని, జాతీయంగా గాని అత్యంత ప్రతికూల పరిస్థితులు నెలకొన్న కాలంలో శక్తి మేరకు పోరాడుతున్నదెవరు? దేశంలో నేటికీ బ్యాంకులు, ఇన్సూరెన్సు, విద్యుత్తు, ఇంధన, ఉక్కు రంగాలు వంటివి ప్రభుత్వ రంగంలోనే కొనసాగుతున్నాయంటే అందుకు కారణం ఆ రంగాల కార్మికుల ప్రతిఘటన కాదా? ఆ ప్రతిఘటన వెనుక వెన్నెముకగా నిలిచిన కమ్యూనిస్టులు కాదా? మోడీ చేసిన నల్ల రైతు చట్టాలను ప్రతిఘటించి ఓడించినది రైతుల వర్గ పోరాటం కాదా? ఆ పోరాటంతో మమేకమై ప్రతీ అడుగులోనూ వెన్నంటి నిలిచిన వారు కమ్యూనిస్టులు కారా? నేడు వీరోచితంగా విశాఖ ఉక్కు కార్మికుల సమ్మె సాగుతోంది. అన్ని నిర్బంధాలను, పాలక పార్టీల నమ్మక ద్రోహాన్ని తట్టుకుని ఆ పోరాటం సాగడం వెనుక కమ్యూనిస్టుల కీలకపాత్ర పాపారావుగారు ఎందుకు చూడలేకపోతున్నారు? నేడు రాష్ట్రంలో విద్యుత్ చార్జీల రూపంలో, బలవంతపు భూసేకరణ రూపంలో, పేదల ఇళ్ళను కూల్చివేసే రూపంలో -ఇలా చాలా చెప్పవచ్చు- పాలక వర్గాలు సామాన్యుల మీద దాడులు ఎడతెరిపి లేకుండా చేస్తూంటే ఆ దుర్మార్గాలను ఎలుగెత్తి ఖండిస్తున్నది ఎవరు? కమ్యూనిస్టులు కాదా? ప్రతీరోజూ ఎక్కడో ఒక దగ్గర పోలీసుల నిర్బంధాన్ని ఎదుర్కొంటున్నా వెనుదిరిగే ఆలోచనే లేకుండా పెనుగులాడుతున్నది ఎవరు? కమ్యూనిస్టులు కాదా? ఇదంతా బతకనేర్వడం కిందే జమ కట్టదలిచారా పాపారావు గారూ?కమ్యూనిస్టు కార్యకర్తల కుటుంబాలకు ఆ పార్టీలు 'భరోసా' ఇవ్వలేకపోతున్నాయంటూ పాపారావు గారు వాపోయారు. 'బతకనేర్చినవారు' అన్నదీ ఆయనే. కార్యకర్తలకు భరోసా లేదన్నదీ ఆయనే. పరస్పరం పొసగని ఈ తరహా వ్యాఖ్యలతో ఎవరిని గందరగోళానికి గురి చేయదలిచారో మరి! కమ్యూనిస్టు కార్యకర్తలు నేటికీ సుందరయ్య, రాజేశ్వరరావు వంటి మహా నేతల స్ఫూర్తితోనే త్యాగాలకు సిద్ధపడి వచ్చి పని చేస్తున్నవారే తప్ప భరోసాలు, గ్యారంటీలు ఉంటేనే పని చేస్తాం అని వచ్చినవారు కాదు. అటువంటి భరోసాలు, ఇన్సూరెన్స్ స్కీములు, ట్రస్టులు పాపారావు గారే చెప్పినట్టు టిడిపి వంటి బూర్జువా పార్టీలలో అవసరం పడవచ్చేమో గాని కమ్యూనిస్టు పార్టీలలో కాదు. ఇక్కడ కమ్యూనిస్టులు ప్రజలకు, ప్రజలు కమ్యూనిస్టులకు భరోసాగా ఉంటారే తప్ప స్కీములు, ట్రస్టులు కావు. కార్పొరేట్ సంస్థల నుండి నిధులను స్వీకరించడానికి తిరస్కరించినది కమ్యూనిస్టులే. ఈ విషయాన్ని సుప్రీం కోర్టు సైతం గుర్తించక తప్పలేదు. ఇది కూడా బతకనేర్వడమేనా పాపారావు గారూ?పాపారావు గారు ఆర్థికవేత్త. మార్క్సిస్టు అవగాహన కూడా కలిగివున్నవారు. కాని ఫైనాన్సు పెట్టుబడిది ప్రధాన పాత్ర అయిన తర్వాత సమాజంలో కార్మికులకు, యజమానులకు మధ్య వర్గ పోరాటాలు తలెత్తే

# ఫాసిజంపై సాధించిన విజయం...



మే 9వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా ఫాసింజపై సాధించిన విజయం ఎనభయ్యవ వార్షికోత్సవాన్ని జరుపుకోనున్నారు. 1945వ సంవత్సరంలో సరిగ్గా ఇదే రోజున సోషలిస్టు రష్యాకు చెందిన రెడార్మీ హిట్లర్ ఫాసిస్టు మూకలను నిర్ణయాత్మకంగా ఓడించి బెర్లిన్‌లోని రీచ్‌స్టాగ్ (జర్మనీ పార్లమెంట్ భవనం)పై ఎర్రజెండాను ఎగురవేశాయి. జాత్యహంకారంతో యావత్ ప్రపంచాన్ని పాదాక్రాంతం చేసుకోవాలని మొదలుపెట్టిన యుద్ధంలో అనివార్యంగా ఓటమిని చవిచూడనున్నానని ముందుగానే గ్రహించిన నాజీ హిట్లర్ ఏప్రిల్ 30న ఆత్మహత్య చేసుకున్నాడు. ప్రస్తుతం నెలకొన్న అంతర్జాతీయ, జాతీయ పరిస్థితులలో ఫాసిజంపై సాధించిన విజయానికి అత్యంత ప్రాముఖ్యత ఏర్పడింది. 1920వ దశకంలో నెలకొన్న తీవ్ర ప్రపంచ ఆర్థిక మాంద్యాన్ని అధిగమించడానికి, రాజ్యాధికారంపై ఆధిపత్యం నిలబెట్టుకోవడానికి పాలక శక్తులు ఫాసిజాన్ని ఆశ్రయించాయి. ప్రపంచవ్యాపంగా అనేక దేశాలలో కార్మికవర్గ పోరాటాలు వెల్లువెత్తి, కమ్యూనిస్టు ఉద్యమాలు ఉధృతంగా పెరుగుతూ వచ్చిన దశాబ్దాల కాలం అది. రష్యాలో 1917లో మహత్తర అక్టోబర్ సోషలిస్టు విప్లవం విజయవంతం కావడం, సమాజంలో అన్ని రకాల దోపిడీలను నిర్మూలించడంలో గొప్ప ముందంజ వేయడం ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల ప్రజానీకానికి స్ఫూర్తినిచ్చింది. అధికారం కోల్పోయిన పాత పాలక వర్గాలు రెచ్చగొట్టిన అంతర్యుద్ధాన్ని, చుట్టుముట్టిన సామ్రాజవాద శక్తులను నవజాత రష్యన్ సోషలిస్టు సమాజం విజయవంతంగా ఎదుర్కొని అధిగమించిన తీరును ప్రత్యక్షంగా గమనించారు. ఈ పరిణామాలతో స్ఫూర్తి పొందిన జర్మనీ, హంగేరీ దేశాలలోని కార్మికవర్గం ఆయా దేశాల్లోని పాలక వర్గాలను అధికారం నుండి కూలదోయడానికి ప్రయత్నించింది. వివిధ కారణాల రీత్యా ఈ తిరుగుబాట్లు విఫలం అయ్యాయి. కానీ పాలక బూర్జువా వర్గం ఈ పరిణామాలతో అప్రమత్తం అయ్యింది. ఆర్థిక సంక్షోభ కాలంలో కార్మిక వర్గానికి నాయకత్వం వహించిన కమ్యూనిస్టు పార్టీలు అధికారం చేజిక్కించుకోకుండా చూడడానికి పాలక శక్తులు రకరకాల ఫాసిస్టు ఎత్తుగడలను అవలంభించాయి. ఇటలీలో ముస్సోలిని, జర్మనీలో హిట్లర్, జపాన్‌లో హిరోహితోలు ఫాసిస్టు శక్తులకు ప్రాతినిధ్యం వహించారు. ఆయా దేశాల్లో ఫాసిజం తలెత్తడానికి దేశీయ బూర్జువా వర్గంతో పాటు ఇంగ్లాండ్, అమెరికా, ఫ్రాన్స్ వంటి పెట్టుబడిదారీ దేశాల్లోని బూర్జువావర్గం కూడా ఎంతగానో తోడ్పడింది. ఫోర్ట్, రాక్‌ఫెల్లర్, కోకోకోలా వంటి బడా పారిశ్రామిక సంస్థలు ఫాసిజం అభివృద్ధి చెందడానికి బహిరంగంగానే తోడ్పాటునిచ్చాయి. ఈ పరిణామాలను దృష్టిలో ఉంచుకునే ఫాసిజం అంటే 'కార్మికవర్గ విప్లవాలకు బెదిరి ఫైనాన్స్ పెట్టుబడి బాహాటంగా ఉగ్రవాద నియంతృత్వానికి పాల్పడడం' అని కమ్యూనిస్టు ఇంటర్నేషనల్ నాయకుడు, ఫాసిస్టు వ్యతిరేక యోధుడు అయిన జార్జి డెమిట్రోవ్ నిర్వచించాడు. హిట్లర్ జర్మనీని పున: సైనికీకరించడం గురించి మొదట్లో పెట్టుబడిదారీ దేశాల్లోని బూర్జువావర్గం ఆందోళన పడలేదు. ఈ భూమ్మీద నుండి కమ్యూనిజాన్ని తుడిచిపెడతాను అన్న హిట్లర్ లక్ష్య ప్రకటనను విశ్వసించారు. వాళ్ళు కోరుకునేది కూడా అదే. నాడు బ్రిటన్ ప్రధానిగా ఉన్న విన్‌స్టన్ చర్చిల్ కమ్యూనిజం పట్ల తనకు ఉన్న తీవ్ర విద్వేషాన్ని ఎన్నడూ దాచిపెట్టుకోలేదు. కమ్యూనిస్టు రష్యాను హిట్లర్ ఓడించి తీరతాడని ఈ పెట్టుబడిదారీ దేశాలు గట్టిగా నమ్మాయి. ఈ గుడ్డి నమ్మకంతోనే హిట్లర్ యూరప్ దేశాల మీద యుద్ధానికి దిగినప్పుడు అతన్ని నిలవరించడానికి ప్రయత్నించలేదు. హిట్లర్ ఫాసిజాన్ని తిప్పికొట్టడానికి 'ఫ్రంట్' కడదాం రమ్మని స్టాలిన్ ప్రతిపాదించినపుడు బ్రిటన్, అమెరికా, ఫ్రాన్స్ దేశాలు గట్టిగా తిరస్కరించాయి. హిట్లర్ తన సైన్యాన్ని ఫ్రాన్స్ మీదకు నడిపించి ఆ దేశాన్ని ఓడించి, బ్రిటన్‌ను బెదిరించిన తరువాత ఆ దేశాలు కళ్లు తెరిచాయి, హిట్లర్ ప్రమాదాన్ని గ్రహించాయి. అయినా 'ఫాసిజానికి వ్యతిరేకంగా కలిసి పోరాడుదాం' అని స్టాలిన్ పదేపదే చేసిన ప్రతిపాదనలను నిర్లక్ష్యం చేశాయి. సోషలిస్టు రష్యాను హిట్లర్ ఓడించి తీరతాడన్న ఆశలు పెట్టుకున్నాయి. ఈ ఆశలతోనే ఫాసిజంపై రెండవ దిక్కు నుంచి సాగించాల్సిన యుద్ధాన్ని అమెరికా, ఇంగ్లాండ్, ఫ్రాన్స్ దేశాలు రెండేళ్లు ఆలస్యంగా మొదలుపెట్టాయి. ఇన్ని ఆటంకాల మధ్యన హిట్లర్ నాజీ సైన్యాన్ని ఎదుర్కొని, ఫాసిజాన్ని మట్టి కరిపించడంలో సోషలిస్టు రష్యా కీలక పాత్ర పోషించింది. ఈ యుద్ధంలో 2 కోట్ల మంది రష్యన్లు అసువులు బాశారు. 30 లక్షల మంది కమ్యూనిస్టు పార్టీ సభ్యులు యుద్ధంలో ప్రాణాలు కోల్పోయారు. దేశీయ పరిశ్రమలు, వ్యవసాయం ఘోరంగా దెబ్బతినిపోయాయి. ఇళ్లు, స్కూళ్లు, ఆసుపత్రులు తదితర మౌలిక వసతులు శిధిలాల గుట్టలుగా మారాయి. స్టాలిన్ గ్రాడ్, లెనిన్ గ్రాడ్, కురుస్క్ ప్రాంతాలలో జర్మన్ ఫాసిస్టు మూకలను ఎదుర్కొని తిప్పికొట్టడంలో అసమాన ధైర్య సాహసాలు ప్రదర్శించారు. మాతృ దేశానికి చెందిన ప్రతి అంగుళం భూభాగాన్ని నిలబెట్టుకోవడానికి సోవియట్ సైన్యాలు భీకర పోరాటం సాగించాయి. రెడార్మీ సాధించిన ఈ విజయాలు చూశాక అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలకు హిట్లర్‌ను ఓడించవచ్చున్న నమ్మకం కలిగింది. హిట్లర్ సైన్యాన్ని సోవియట్ భూభాగం నుంచి నిర్ణయాత్మకంగా, విజయవంతంగా వెనక్కి తిప్పికొట్టడం మొదలవడం చూసి అప్పుడు పై మూడు దేశాలు జర్మనీ మీద రెండవ దిక్కు నుంచి దాడులు మొదలుపెట్టాయి. సోవియట్ రెడార్మీ కేవలం తమ భూభాగం నుంచి నాజీ సైన్యాన్ని తిప్పికొట్టడంతో సరిపెట్టుకోకుండా కమ్యూనిస్టు అంతర్జాతీయ స్ఫూర్తితో జర్మనీ రాజధాని బెర్లిన్ వైపుగా దూసుకుపోతూ అంతకు ముందు హిట్లర్ పాదాక్రాంతం చేసుకున్న యూరప్ దేశాల భూభాగాలను ఒకటొకటిగా విముక్తం చేశాయి. ఈ క్రమంలో ఫాసిస్టు ఆక్రమిత దేశాల్లోని కమ్యూనిస్టు పార్టీలు వీరోచిత పాత్ర పోషించాయి. ఆయా దేశాల్లో ఫాసిస్టు శక్తులకు వ్యతిరేకంగా ప్రతిఘటనా పోరాటాలు పెంపొందించడానికి, గెరిల్లా దాడులు నిర్వహించడానికి కృషి చేశాయి. అత్యంత ధైర్య సాహసాలతో సాగిన ఈ కృషికి విస్తృతమైన మన్నన లభించింది. హిట్లర్ ఓటమి చవిచూశాక నాజీ సైన్యం ఆక్రమించుకున్న అనేక దేశాల్లోని ప్రజానీకం కమ్యూనిస్టు పార్టీని ఏర్పాటు చేసుకొని తమ తమ దేశాలను సోషలిస్టు పంథా వైపు నడిపించే కృషి చేపట్టాయి. ఈ క్రమంలోనే అనేక తూర్పు యూరప్ దేశాలు కమ్యూనిస్టు దేశాలుగా అవతరించాయి. ఫ్రాన్స్, స్పెయిన్ వంటి పశ్చిమ యూరప్ దేశాలలో కమ్యూనిస్టు పార్టీలు గణనీయమైన రాజకీయ శక్తిగా ఎదిగాయి. కమ్యూనిజం ప్రాభవాన్ని, సోషలిజం విస్తరణలను దృష్టిలో ఉంచుకుని బూర్జువావర్గం ఆధిపత్యాన్ని నిలబెట్టుకోవడానికి అమెరికా యూరప్ పున:నిర్మాణానికి ఒక 'మాస్టర్ ప్లాన్' రూపొందించింది. పెట్టుబడిదారీ దేశాలు కూడా ఈ కాలంలోనే అనేక సామాజిక సంక్షేమ పథకాల అమలుకు పూనుకున్నాయి. 'సంక్షేమ రాజ్యా'ల భావన ఉనికిలోకి వచ్చింది. ఫాసిజాన్ని నిర్ణయాత్మకంగా ఓడించడంలో సోవియట్ సోషలిస్టు రష్యా, రెడార్మీ నిర్వహించిన మహత్తర పాత్రను తుడిచిపెట్టేదానికి పెట్టుబడిదారీ వర్గాలు శతథా ప్రయత్నించి విఫలమయ్యాయి. చరిత్రను వక్రీకరించడానికి సాంస్కృతిక రంగాన్ని ఒక సాధనంగా వాడుకున్నాయి. రెండవ ప్రపంచ యుద్ధం మీద హాలీవుడ్ నిర్మించిన సినిమాలు ఇందుకు ఒక ఉదాహరణ. ఈ యుద్ధంలో అమెరికా, బ్రిటన్‌లు పోషించిన పాత్రను ఎక్కువ చేసి చూపిస్తూ, రెడార్మీ నిర్ణయాత్మక పాత్రను కావాలనే తక్కువ చేసి చూపడమో లేదా పూర్తిగా విస్మరించడమో చేశాయి.

# మితిమీరిన వీధి కుక్కల దాడులు



ఇటీవల వెలువడిన ఒక సర్వే ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా సంభవించే రేబిస్ మరణాల్లో 36 శాతం మన దేశం నుంచే ఉంటుండటం ఆలోచించాల్సిన విషయం. అంతేకాదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యు.హెచ్.ఓ ) ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఈ వీధికుక్కల కాటు వల్ల ఏటా 18 వేల నుంచి 20 వేల మరణాలు సంభవిస్తుండటం, 30 నుంచి 60 శాతం మృతుల్లో అభం శుభం తెలియని చిన్నారులు ఎక్కువగా ఉంటుండటం మానవత్వం వున్న ప్రతి ఒక్కరి హృదయాలను తీవ్రంగా కలిచివేసే విషయం. అదేవిధంగా యానిమల్ బర్త్ కంట్రోల్ రూల్-2001 ప్రకారం ఈ వీధి కుక్కల జనాభాను తగ్గించడానికి వాటికి స్టెరిలైజేషన్ టీకాలు వేయాల్సి ఉంటుంది. అయితే చాలా రాష్ట్రాల్లో నిధుల కొరతతో వీటికి టీకాలు వేయడంలో విఫలం అవుతుండటం ప్రజల పాలిట శాపంగా మారి, ఈ వీధి కుక్కల దాడులు వల్ల ప్రజల అమూల్యమైన ప్రాణాలకు ఏ మాత్రం గ్యారంటీ లేకుండా పోతోంది. ఇప్పటికైనా మించిపోయింది లేదు. ఈ వీధి కుక్కల కాటు నుంచి దేశ ప్రజానీకానికి విముక్తి కలిగించాలంటే తక్షణమే మన కేంద్ర ప్రభుత్వం వారు యుద్ధ ప్రాతిపదికన కదలాలి. సంబంధిత శాఖ వారికి ఈ వీధి కుక్కల దాడులను అరికట్టే చర్యలకు పూనుకునేలా సిఫారసు చేయాలి. లేకపోతే ప్రతి ఏడాది వేలాది మంది విలువైన ప్రాణాలు ఈ వీధికుక్కల కాటు వల్ల అనంత వాయువుల్లో కలిసిపోతాయి. వీధి కుక్కల దాడుల విషయంలో తస్మాత్ జాగ్రత్త!

# మధ్యతరగతి ఎందుకు కొనలేకపోతున్నది?

దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచిన మధ్యతరగతి నేడు కొనుగోలు తగ్గించుకుంటున్నది. గత అనేక దశాబ్దాలుగా ప్రభుత్వ విధాన నిర్ణయాలను తీవ్రంగా ప్రభావితం చేసిన ఈ వర్గం నేడు ఆ ప్రభుత్వాల విధానాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. పెరుగుతున్న ఖర్చులు-తరుగుతున్న ఆదాయాలతో ఆందోళన చెందుతున్నది. తమ గురించి, తమ పిల్లల భవిష్యత్ గురించి వేదనకు గురౌతున్నది. తమ దగ్గర వున్న కొద్దిపాటి డబ్బును ఖర్చు చేయడానికి భయపడుతున్నది. వీటన్నిటి ప్రభావం రియల్ ఎస్టేట్ వ్యాపారం, సరుకులు, వాహనాల కొనుగోలు రూపాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. ఈ తరగతితో శక్తికి మించి అప్పులు చేయించి లాభపడిన వ్యాపార సంస్థలు నేడు వ్యాపార లావాదేవీలు తగ్గిపోయాయని గగ్గోలు పెడుతున్నాయి. ఈ స్థితి నుండి తమను పాలకులు బయట వేస్తారనే విశ్వాసం కోల్పోయి, అతీతశక్తులను ఆరాధించడం పెరిగింది. గత మూడు దశాబ్దాల్లో ప్రపంచీకరణ విధానాలతో వేగంగా విస్తరించిన మధ్యతరగతి నేడు జాతీయ, అంతర్జాతీయ ఆర్థిక, రాజకీయ పరిస్థితుల వల్ల తీవ్ర ఆందోళనకు గురౌతున్నది. ఆక్స్‌ఫర్డ్ ఎకనామిక్స్ అంచనా ప్రకారం, రాబోయే పది సంవత్సరాల్లో మన దేశంలో మధ్యతరగతి కుటుంబాలు రెట్టింపు అవుతాయి. 2024లో 35 కోట్లుగా వున్న ఈ తరగతి 2034 నాటికి 69 కోట్లకు పెరుగుతుందని తెలిపింది. అందుకే దేశాభివృద్ధిలో ఈ తరగతి వినిమయం చాలా కీలకమవుతుంది. కార్పొరేట్ వ్యాపార సంస్థలు వీరిని ఆకర్షించి వ్యాపారాన్ని పెంచుకోవడానికి, ఊహల పల్లకిలో పెట్టి పాలకులు లాభపడడానికి, అసత్యాలు, అర్ధసత్యాలతో సంచలనాత్మక ప్రసారాలతో రేటింగ్ పెంచుకోవడానికి మీడియా నిత్యం అనేక ప్రయత్నాలు చేస్తుంటుంది. తమ అభివృద్ధికి అమెరికా డాలర్లను కొలమానంగా భావించే కొద్దిమంది మధ్యతరగతి వారు తమ పిల్లల భవిష్యత్ గురించి నేడు ట్రంప్ విధానాలతో భయాందోళన చెందుతున్నారు. దేశంలో 11 సంవత్సరాలుగా నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఉద్యోగ భద్రత లేకపోవడం, ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం, ధరలు పెరగడంతో మధ్యతరగతి ఖర్చు చేయడానికి భయపడుతుంది. తమ ఆదాయంలో ఎక్కువ భాగం అప్పుల వడ్డీలు, ఇఎంఐ లు చెల్లించడానికే సరిపోయే స్థితికి చేరింది. గత 25 సంవత్సరాల్లో వస్తువుల వాడకం, గృహ నిర్మాణం ద్వారా విస్తరించిన వినిమయ మార్కెట్ నేడు మందగించింది. ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్ నిర్వహించిన సర్వే ప్రకారం దేశంలోని మొత్తం కుటుంబాల్లో 67 శాతం మంది వ్యక్తిగత రుణాలు తీసుకున్నారని, వీరిలో 53 శాతం మంది 30 ఏళ్ళ లోపు వారని తెలిపింది. ఇందులో అత్యధికులు ఐటి ఉద్యోగులు. వీరే నయా మధ్యతరగతివారు. రేపు లేదన్నట్లు ఖర్చు చేయగల ఖరీదైన వినిమయదారులు. రిజర్వుబ్యాంకు రిపోర్టు ప్రకారం 2018లో మధ్యతరగతి వారు తమ ఆదాయంలో 30.4 శాతం అప్పుల చెల్లింపులకు ఖర్చు చేస్తుండగా, నేడు సుమారు 41 శాతం ఖర్చు చేస్తున్నారు. ఇంత పెద్ద ఎత్తున అప్పుల చెల్లింపులు వుండడంతో కొత్త సరుకులను కొనడం పట్ల ఆసక్తి చూపడంలేదు. దీని ప్రభావం దేశ ఆర్థిక వ్యవస్థ మీద తీవ్రంగా ఉంది. తయారీ రంగం విస్తరించకపోవడం, కొత్త ఉపాధి అవకాశాలు తగ్గడం, మధ్యతరహా వ్యాపారాలు, రియల్ ఎస్టేట్ లాంటి రంగాలు కష్టాల్లో కూరుకుపోయాయి. హిందుస్తాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా సంస్థలు పట్టణాల్లో కొనుగోలు తమ అంచనాల కంటే ఎక్కువగా తగ్గిందని ప్రకటించాయి.

# విశాఖ భూములు కారుచౌకగా కట్టబెడుతున్నారు

ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించాలనే పేరుతో విశాఖలో అత్యంత విలువైన భూములను అతి తక్కువ ధరలకే కట్టబెట్టే ప్రయత్నంలో రాష్ట్ర ప్రభుత్వం నిగమ్నమైంది. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో విశాఖలోని వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను చడీచప్పుడు కాకుండా కారుచౌకగా కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్నది. ఇటీవల టాటా కన్సల్టెన్సీ సర్వీస్ లిమిటెడ్ (టిసిఎస్)కి హిల్ నెంబర్ 3లో 21 ఎకరాల భూములను కేటాయించారు. ఉర్సా కంపెనీకి దాని పక్కన, కాపులుప్పాడలోనూ భూమిని కేటాయించారు. టిసిఎస్ రూ.1370 కోట్ల పెట్టుబడులతో 12 వేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. టిసిఎస్‌కు ఎకరా 99 పైసలకే కేటాయించినట్లు వార్తలు వచ్చాయి. ప్రతిష్టాత్మక టిసిఎస్ ఇట్లాంటి ఒప్పందానికి ఎలా అంగీకరించింది? ఇది ప్రభుత్వం అత్యుత్సాహమా? వాస్తవం ఏంటనేది ప్రజలకు తెలియజేయాలి. ఆ పక్కనే ఉర్సా కంపెనీకి భూములు కేటాయించడం పట్ల కూడా ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది. దీనికి ప్రధాన కారణం ఈ కంపెనీని 2025 ఫిబ్రవరి 12న ప్రారంభించారు. దీనికి కార్పొరేట్ గుర్తింపు (రిజిస్ట్రేషన్ నెంబర్ 193897) ఇచ్చారు. రూ.10 లక్షల పెట్టుబడితో ఏర్పడిన కంపెనీ ఇది. రెండు తెలుగు రాష్ట్రాల్లోను వేల కోట్ల పెట్టుబడి పెట్టడానికి ఎలా ఒప్పందం కుదుర్చుకున్నారు? ఈ కంపెనీకి ఇద్దరు మాత్రమే డైరెక్టర్లుగా వున్నారు. ఐటి రంగంలో కనీసం గుర్తింపు లేని కంపెనీ. ఇలాంటి కంపెనీకి టిసిఎస్ పక్కనే కేటాయిస్తే అంతర్జాతీయ గుర్తింపు వస్తుందనే కుట్ర దాగి వుందా? లేదా ఏ లాభాపేక్షతో ఉర్సాకు భూములు కేటాయించారు? ప్రభుత్వ పెద్దలే చెప్పాలి. రాష్ట్ర ప్రభుత్వంలో అనుకూలురు వుంటే కోట్లాది విలువ చేసే భూములను పొందవచ్చనేది ఉర్సా ఉదంతం తెలియజేస్తున్నది. ఉర్సా కంపెనీకి కేటాయించిన భూములపై అనేక అనుమానాలను విశాఖ ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. నిజానిజాలను రాష్ట్ర ప్రభుత్వమే ప్రజలకు చెప్పాల్సి వుంది. ఉర్సా కంపెనీకి కేటాయించిన భూమి అత్యంత విలువైన భూమి. ఈ కంపెనీలతో జరిగిన ఒప్పందాలు అత్యంత రహస్యంగా వుంచాల్సిన దుస్థితి ఎందుకు దాపురించింది? మొదట ఎకరా 99 పైసలకే కేటాయించారని ప్రసార మాధ్యమాల్లో ప్రచారం జరిగింది. ప్రభుత్వం వెంటనే ఎకరా 99 పైసలకు కాదని బదులిచ్చింది. ఒక కంపెనీతో ఎం.ఒ.యు కుదుర్చుకున్నప్పుడు ఆ కంపెనీ చరిత్ర తెలుసుకోవాలి. చేసుకున్న ఒప్పందాన్ని అమలు చేస్తుందా? లేదా? అనే విశ్వాసనీయమైన అంశాలను పరిగణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా భూములు కేటాయించినట్లు అర్థమౌతుంది. ఉర్సా క్లస్టర్ అంతర్జాతీయంగా పేరున్న నిపుణులతో ఏర్పాటయిన కంపెనీ అని, ఈ కంపెనీ రూ.5196 కోట్ల పెట్టుబడితో డేటా సెంటర్ ఏర్పాటు చేసి 2500 మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం ప్రచారం చేస్తున్నది. విశాఖ ఐ.టి పార్కు దగ్గర హిల్ నెంబర్ 3లో 3.50 ఎకరాలు, కాపులుప్పాడలో 56 ఎకరాలు, మొత్తంమీద 60 ఎకరాలు కేటాయించారు. ఈ భూములు వేల కోట్ల రూపాయల ఖరీదైనవి. కాపులుప్పాడలో కేటాయించిన 56 ఎకరాలకు ఎకరా 50 లక్షలకే కేటాయించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. అంటే 28 కోట్లకే కేటాయించారు. హిల్ టాప్‌పై ఉన్న 3.50 ఎకరాలను ఎకరా కోటి చొప్పున 3.50 కోట్లకే భూములు కేటాయించారు. ఇంత కారుచౌకగా ఊరు, పేరు లేని కంపెనీకి కేటాయించడం వెనుక ఆంతర్యం ఏమిటో ప్రభుత్వమే చెప్పాలి. ఇంత అడ్డగోలుగా భూములు కేటాయించి దానిని సమర్ధించుకొనే ప్రయత్నం చేయడం దుర్మార్గమైనది. విశాఖ ఆర్థిక రాజధాని. ఈ ప్రాంత అభివృద్ధికి కీలకమైన భూములు, కొండలను పరిరక్షించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. ప్రభుత్వ స్థలాలకు రాష్ట్ర ప్రభుత్వం ట్రస్టీగా వుండి పరిరక్షించాల్సింది పోయి పెట్టుబడిదారులకు లీజుల పేరుతో కారుచౌకగా భూములు కట్టబెడుతున్నారు. భూ దోపిడీకి పాల్పడుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత విశాఖ ఆర్కే బీచ్‌లో ఉన్న 13.43 ఎకరాల భూమిని లూలు కంపెనీకి కట్టబెట్టారు. అదాని డేటా సెంటర్‌కు 190 ఎకరాల భూమిని హిల్‌టాప్‌లో కేటాయించారు. గూగుల్ డేటా సెంటర్‌కు తర్లువాడ దగ్గర 250 ఎకరాలు కేటాయిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. గతంలో కూడా నగరం నడిబొడ్డున విప్రో, సత్యం కంప్యూటర్స్‌కు ఇదే తరహాలో జరిగింది. తరువాత అది టెక్ మహేంద్ర కంపెనీగా మార్పు చెందింది. ఐటి సెజ్ హిల్ టాప్‌లో ఇప్పటికే ఐటి కంపెనీలు ఏర్పడ్డాయి. ప్రభుత్వం కేటాయించిన భూముల్లో ఏర్పడిన కంపెనీల్లో ఎంత మందికి ఉపాధి కల్పిస్తామన్నారు? ఎంత మందికి కల్పిస్తున్నారు? వంటి వివరాలను బహిర్గతం చేయాలి. ఇలావుండగా, ఇటీవల కాలంలో అక్కడే ఉన్న ఐటి కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగులకు సరిగ్గా జీతాల చెల్లింపులు జరగడంలేదని ఆందోళనలకు దిగారు. విశాఖ ఆర్థిక రాజధాని. ఈ ప్రాంత అభివృద్ధికి కీలకమైన భూములు, కొండలను పరిరక్షించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. ప్రభుత్వ స్థలాలకు రాష్ట్ర ప్రభుత్వం ట్రస్టీగా వుండి పరిరక్షించాల్సింది పోయి పెట్టుబడిదారులకు లీజుల పేరుతో కారుచౌకగా భూములు కట్టబెడుతున్నారు. భూ దోపిడీకి పాల్పడుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత విశాఖ ఆర్కే బీచ్‌లో ఉన్న 13.43 ఎకరాల భూమిని లూలు కంపెనీకి కట్టబెట్టారు. అదాని డేటా సెంటర్‌కు 190 ఎకరాల భూమిని హిల్‌టాప్‌లో కేటాయించారు. గూగుల్ డేటా సెంటర్‌కు తర్లువాడ దగ్గర 250




ఎకరాలు కేటాయిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. గతంలో కూడా నగరం నడిబొడ్డున విప్రో, సత్యం కంప్యూటర్స్‌కు ఇదే తరహాలో జరిగింది. తరువాత అది టెక్ మహేంద్ర కంపెనీగా మార్పు చెందింది. ఐటి సెజ్ హిల్ టాప్‌లో ఇప్పటికే ఐటి కంపెనీలు ఏర్పడ్డాయి. ప్రభుత్వం కేటాయించిన భూముల్లో ఏర్పడిన కంపెనీల్లో ఎంత మందికి ఉపాధి కల్పిస్తామన్నారు? ఎంత మందికి కల్పిస్తున్నారు? వంటి వివరాలను బహిర్గతం చేయాలి. ఇలావుండగా, ఇటీవల కాలంలో అక్కడే ఉన్న ఐటి కంపెనీలో పని చేస్తున్న ఉద్యోగులకు సరిగ్గా జీతాల చెల్లింపులు జరగడంలేదని ఆందోళనలకు దిగారు. ఎ.పి పారిశ్రామికంగా పురోభివృద్ధి చెందాలంటే, ఉపాధి అవకాశాలు రావాలంటే రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించడమే కీలకమైనది. నేడున్న కేంద్ర ప్రభుత్వానికి మన రాష్ట్ర కూటమి ప్రభుత్వం మద్దతు చాలా కీలకమైనది. కూటమి ప్రభుత్వం ఒత్తిడి తీసుకొస్తే ప్రత్యేక హోదా సాధించవచ్చు. ఫలితంగా అనేక కంపెనీలు రాష్ట్రానికి వచ్చే అవకాశాలున్నాయి. తద్వారా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి పూనుకోవచ్చు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయకుండా కూటమి నాయకులు ప్రభు భక్తి చాటుకుంటున్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని తాకట్టుపెట్టే విధంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ప్రత్యేక హోదా కోసం అన్ని పక్షాలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి. విశాఖలో ఉర్సా కంపెనీకి కేటాయించిన భూములు అత్యంత విలువైనవి. ఈ ప్రాంతం పచ్చని కొండలతో నిండి వుంటుంది. ఇప్పుడు వాటిని ధ్వంసం చేస్తున్నారు. విశాఖ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పర్యావరణాన్ని, ప్రకృతిని కాపాడాలి. వికసిత ఆంధ్రప్రదేశ్‌లో పర్యావరణం చాలా కీలకమైనది విజన్ 2047లో రాష్ట్ర ప్రభుత్వం ప్రటించింది. ఈ దృష్ట్యా ఉర్సాకు కేటాయించిన భూములను వెనక్కి తీసుకోవాలి. లేదంటే ప్రజాగ్రహానికి గురికావల్సి వస్తోంది.